# నేడు కుంభమేళాకు రాష్ట్రపతి



న్యూఢిల్లి, యదార్థవాది ప్రతినిధి, పిబ్రవరి 9: రాష్ట్రపతి ద్రౌపదీ ముర్మూ కుంభమేళా పర్యటన ఖరారైంది. సోమవారం ప్రయాగ్‌రాజ్‌కు రానున్నారు.. త్రివేణీ సంగమంలో పుణ్యస్నానమా చరించడం తోపాటు స్థానిక ఆలయంలో ప్రత్యేక పూజలు చేయనున్నారు. రాష్ట్రపతి పర్యటన నేపథ్యంలో కుంభమేళాలో భద్రత కట్టుదిట్టం చేశారు. "రాష్ట్రపతి ద్రౌపదీ ముర్మూ ఫిబ్రవరి 10 ఉదయం ప్రయాగ్‌రాజ్‌కు చేరుకుంటారు. త్రివేణీ సంగమంలో పుణ్యస్నానం, ప్రార్థనలు చేస్తారు. అనంతరం బడే హనుమాన్ ఆలయం, పవిత్రమైన అక్షయవత్ వృక్షాన్ని సందర్శిస్తారు. కుంభమేళా ప్రదేశంలో ఏర్పాటు చేసిన 'డిజిటల్ కుంభ్ అనుభవ్ సెంటర్'ను పరిశీలిస్తారు" అని రాష్ట్రపతి భవన్ వర్గాలు వెల్లడించాయి. ద్రౌపదీ ముర్మూ పర్యటన సమయంలో ఆమె వెంట యూపీ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ ఉంటారని సీఎంవో వెల్లడించింది. గతంలో భారత తొలి రాష్ట్రపతి డాక్టర్ రాజేంద్ర ప్రసాద్ కూడా కుంభమేళాకు హాజరయ్యారని తెలిపింది.

# మరో భారీ ఎన్‌కౌంటర్

## 31 మంది మావోయిస్టుల మృతి

ఛత్తీస్‌గఢ్, యదార్థవాది ప్రతినిధి, పిబ్రవరి 9: 2026 నాటికి మావోయిస్టులను కేంద్ర ప్రభుత్వం తుడిచిపెడుతుందని జనవరి 6న కేంద్ర హోం మంత్రి అమిత్‌షా పేర్కొన్న నేపథ్యంలో ఆపరేషన్లు వేగవంతమయ్యాయి.. అందులో బాగంగా బీజాపూర్ జిల్లా నేషనల్ పార్క్ అటవీ ప్రాంతంలో భద్రతా బలగాలు, మావోయిస్టుల మధ్య ఎదురుకాల్పులు జరిగాయి. ఈ ఘటనలో 31 మంది మావోయిస్టులు మృతిచెందగా.. పలువురు గాయపడ్డారు. మావోయిస్టుల కోసం డీఆర్‌జీ, ఎస్టీఎఫ్, కోబ్రా బృందాలు గాలింపు కొనసాగిస్తున్నాయి.



2వ పేజీలో...

# ఘనంగా సరస్వతి పుష్కారాలను నిర్వహిస్తాం

## మంత్రులు కొండ సురేఖ, శీధర్ బాబు, పొన్నం



2వ పేజీలో...

భూపాలపల్లి, యదార్థవాది ప్రతినిధి, పిబ్రవరి 9: భూపాలపల్లి జిల్లా మహదేవ్ పూర్ మండలం కాళేశ్వరంలోని శ్రీ కాళేశ్వర ముక్తేశ్వర దేవాలయంలో 42 సంవత్సరాల సుదీర్ఘ కాలం తర్వాత నిర్వహించిన మహా కుంభాభిషేకంలో అటవీ, పర్యావరణ, దేవాదాయ ధర్మాదాయ శాఖామాత్యులు శ్రీమతి కొండా సురేఖ, మంత్రులు శ్రీధర్ బాబు, పొన్నం ప్రభాకర్ లతో కలిసి పాల్గొన్నారు. వేద పండితుల వేద మంత్రోచ్ఛారణల మధ్య శృంగేరి పీఠానికి సంబంధించిన తపోవన పీఠాధిపతి శ్రీ సచ్చిదానంద సరస్వతి ఆధ్వర్యంలో వైభవోపేతంగా నిర్వహించిన ఈ కార్యక్రమంలో మంత్రులు ప్రత్యేక పూజలు నిర్వహించారు.

# నక్సల్స్ రహిత దేశంగా భరత్

-ఛత్తీస్‌గఢ్ చరిత్రలోనే రెండో భారీ ఎన్‌కౌంటర్‌గా

-కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా

న్యూడిల్లి, యదార్థవాది ప్రతినిధి, ఫిబ్రవరి 9: ఛత్తీస్‌గఢ్ బీజాపుర్ జిల్లాలో జరిగిన భారీ ఎన్‌కౌంటర్ ఘటనపై కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా స్పందించారు. ఛత్తీస్‌గఢ్‌లోని బీజాపుర్ జిల్లాలో జరిగిన భారీ ఎన్‌కౌంటర్‌లో 31 మంది మావోయిస్టులు మరణించిన విషయం తెలిసిందే. మృతుల సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉన్నట్లు సమాచారం. ఈ ఘటనపై కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా స్పందిస్తూ..

2వ పేజీలో...



# ప్రజాస్వామ్యాన్ని ఖూని చేస్తున్నారు



## కాంగ్రెస్ ఎంపీ ప్రియాంక గాంధీ.

వయనాడ్, యదార్థవాది ప్రతినిధి, పిబ్రవరి 9: వయనాడ్ అసెంబ్లీ నియోజకవర్గంలోని పార్టీ బూత్ స్థాయి నాయకులతో మాట్లాడుతూ భారత దేశ చరిత్రలో మెదటిసారిగా కేంద్ర ప్రభుత్వంలోని భాజపా రాజ్యాంగం, ప్రజాస్వామ్యాన్ని ఖూని చేసేందుకు ప్రయత్నిస్తుందని కాంగ్రెస్ ఎంపీ ప్రియాంక ఆరోపించారు.'రాజ్యాంగాన్ని, ప్రజాస్వామ్యాన్ని బలహీనపరిచే పనిలో మన కేంద్రం ఉందని, ఇది దేశ చరిత్రలోనే తొలిసారి. ప్రస్తుతం మనం చేస్తున్న పోరాటం మన సొంత రాజకీయాల కోసం కాదని, భారత దేశ రక్షణ కోసమని మీరు గుర్తుంచుకోవాలి'అని ఆమె అన్నారు. ఈ సందర్భంగా ఆమె మానవ - జంతు సంఘర్షణలను గురించి ప్రస్తావించారు. 'ఈ సమస్య పరిష్కారమయ్యేందుకు చర్యలు తీసుకుంటాను. ఈ అంశాన్ని ఇప్పటికే అనేక సార్లు లేవనెత్తా. మెరుగైన భద్రతా చర్యల కోసం నిధులు చాలా కీలకం. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నుంచి వాటిని రాబట్టడం చాలా కష్టంగా ఉందని, ఇక, నిధుల కేటాయింపుపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు తాను లేఖ రాస్తానని ప్రియాంక గాంధీ అన్నారు.

# బానిస సంకెళ్లతో..!



2వ పేజీలో...

-భారతీయ వలసదారుల బహిష్కరణ

-మధ్యయుగం, చీకటి యుగాలను తలపిస్తుంది

విజయవాడ, యదార్థవాది ప్రతినిధి, పిబ్రవరి09: ట్రంప్ పరిపాలన వివిధ దేశాలకు వలస వచ్చినవారిని బహిష్కరించడం, మధ్యయుగ బానిసల మాదిరిగా వారికి సంకెళ్ళు వేయడం, బంధించడం ప్రాథమిక మానవ హక్కులను ఉల్లంఘించే దూకుడు చర్యలలో అత్యంత అమానవీయమైనదని మార్క్సిస్ట్ లెనినిస్ట్పార్టీ ఆఫ్ ఇండియా (రెడ్ ఫ్లాగ్) పార్టి కేంద్ర కమిటీ ప్రధాన కార్యదర్శి యంఎస్ జయకుమార్, రాష్ట్ర కమిటీ కార్యదర్శి మరీదు ప్రసాద్ బాబు లు అన్నారు.

# బాండ్ పేపర్లు బుట్టదాఖలు కావాల్సిందేనా

*-సన్న వడ్లకు బోనస్ పేరుతో రైతులను కాంగ్రెస్ దగా చేసింది*

*-సన్నవడ్లకు 8 లక్షల 64 వేల మెట్రిక్ టన్నులకు 432 కోట్ల బకాయి*

*-రైతులు బోనస్ డబ్బుల కోసం అధికారుల చుట్టూ తిరుగుతున్నారు*

*-సన్న వడ్లకు బోనస్ విడుదల చేయాలని ముఖ్యమంత్రి కి బహిరంగ లేఖ*

*-మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు*

సిద్దిపేట, యదార్థవాది ప్రతినిధి, పిబ్రవరి 9: సార్వత్రిక ఎన్నికల సమయంలో వరంగల్ రైతు డిక్లరేషన్ పేరిట మీరు అనేక హామీలను ఇచ్చారు. అందులో 2లక్షల రూపాయల రుణమాఫీ అంతంత మాత్రమే పూర్తి చేసారు. రైతు భరోసా పెట్టుబడి సాయానికి కోతలు పెట్టారు. ఇప్పుడేమో సన్నవడ్లకు మీరు ఇస్తానన్న బోనస్ డబ్బులను బోగస్ అన్నట్లుగానే ఎగవేస్తున్నారు. రైతు పండించిన అన్ని పంటలకు క్వింటాలుకు 500 బోనస్ ఇస్తామని ఆనాడు ప్రకటించి యూటర్న్ తీసుకున్నారు.

2వ పేజీలో...





దక్షిణాది రాష్ట్రాలు ఒక తాటి పైకి రావాలి

సుపరిపాలనకు ప్రజా ప్రభుత్వం ఒక ఉదాహరణ

# సామాజిక న్యాయమే మా విధానం

3వ పేజీలో...

# చరిత్ర సృష్టించిన రోహిత్ శర్మ.. క్రిస్ గేల్ రికార్డ్ బద్దలు..!!




2వ పేజీలో...

కటక్, యదార్థవాది ప్రతినిధి, ఫిబ్రవరి 9: టీమిండియా కెప్టెన్ రోహిత్ శర్మ చరిత్ర సృష్టించాడు. అంతర్జాతీయ వన్డేల్లో అత్యధిక సిక్స్‌లు బాదిన రెండో బ్యాటర్‌గా నిలిచాడు. ఈ క్రమంలో అతను యూనివర్సల్ బాస్, వెస్టిండీస్ విధ్వంసకర బ్యాటర్ క్రిస్ గేల్ రికార్డ్‌ను బద్దలు కొట్టాడు. ఇంగ్లండ్‌తో కటక్ వేదికగా ఆదివారం జరుగుతున్న రెండో వన్డేలో రోహిత్ శర్మ ఈ ఫీట్ సాధించాడు. ఈ మ్యాచ్‌లు మూడో సిక్స్ బాది క్రిస్ గేల్‌ను అధిగమించాడు. గస్ అట్కిన్సన్ వేసిన రెండో ఓవర్‌లో సిక్స్ బాదిన రోహిత్..

# ఎమ్మెల్సీ అభ్యర్థులు లేని భారాస

కుల గణనలో పాల్గొనని కేటీఆర్.. రీ-సర్వే గురించి మాట్లాడుతారా?

టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్‌గౌడ్

హైదరాబాద్, యదార్థవాది ప్రతినిధి, పిబ్రవరి 9: తెలంగాణలో కులగణన సర్వే పారదర్శకంగా జరిగిందని, కేటీఆర్ ఎలాంటి ఆధారాలు లేకుండా బీసీ కులగణనను తప్పుల తడక అనటం సరికాదని టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్‌గౌడ్ అన్నారు. ఆదివారం అయన మీడియాతో మాట్లాడుతూ తెలంగాణలో కులగణన సర్వే పారదర్శకంగా జరిగింది కనుక ఓర్వలేఖ ప్రజా ప్రభుత్వనికి పెరువస్తుందని కుట్రతో మాత్రమే కేటీఆర్



3వ పేజీలో...

# జనమే వద్దనుకుంటే మేమేం చేస్తాం?

**సమర్థ నాయకత్వంలోనే అభివృద్ధి**

**దిల్లీలో భాజపా విజయంపై మోదీకి అభినందనలు**



అమరావతి, యదార్థవాది ప్రతినిధి, పిబ్రవరి 9: దేశంలో, రాష్ట్రంలో దృఢమైన ప్రభుత్వాలు ఉండి, సరైన నాయకుడు మోది సారథ్యంలో పరిపాలన స్థిరంగా కొనసాగితేనే అభివృద్ధి సాధ్యపడుతుందని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. ఎవరికి ఇష్టమున్నా లేకపోయినా, భారత్‌కు ఈ సమయంలో సరైన నాయకుడు ప్రధాని నరేంద్రమోదీ అని, ఆయన అనుసరిస్తున్న అభివృద్ధి నమూనానే దేశానికి కావాలని పేర్కొన్నారు. దిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో మోదీ నాయకత్వంలోని ఎన్డీయేకు ప్రజలు అద్భుత విజయాన్ని కట్టబెట్టారంటూ.. ప్రధానికి అభినందనలు తెలిపారు. దిల్లీలో ఆప్, ఏపీలో వైకాపా ప్రభుత్వాలు అనుసరించిన విధానాల్లో చాలా పోలికలున్నాయని, అవి ఘోరంగా విఫలమయ్యాయని, అందుకే ప్రజలు వారిని తిరస్కరించారని పేర్కొన్నారు. శనివారం ఉండవల్లిలోని నివాసంలో

కొలంబియా, మెక్సికో, బ్రెజిల్ వంటి దేశాలు గట్టిగా ఖండించబడ్డాయి. వారిలో కొందరు ఈ అమానవీయ చర్యకు పాల్పడటానికి యుఎస్ సైనిక విమానాలకు వాయు స్థలాన్ని కూడా తిరస్కరించినప్పుడు, వారి పౌరులను తిరిగి తీసుకురావడానికి వారి స్వంత వైమానిక రవాణా మార్గాలను పంపినప్పుడు, మోడీ పాలన దాని సామ్రాజ్యవాద మాస్టర్లకు సిగ్గు లేకుండా మోకరిల్లింది. యుఎస్ సైనిక విమానాన్ని తన పౌరులతో గొలుసులతో భారతీయ మట్టిపైకి దిగడానికి అనుమతించడం ద్వారా మోడీ పాలన నికృష్టచర్యకు తలవంచింది. భారతీయులకు ఈ చర్య అవమానం. యుఎస్ సామ్రాజ్యవాదం యొక్క దారుణమైన చర్యను, దానికి మోడీ పాలన సమర్ధనను మార్క్సిస్ట్ లెనినిస్ట్పార్టీ ఆఫ్ ఇండియా (రెడ్ ఫ్లాగ్) సెంట్రల్ కమిటీ తీవ్రంగా ఖండిస్తుందని ఆదివారం పత్రిక ప్రకటనలో తెలిపారు.

## శ్రీవారిని దర్శించుకున్న హీరోయిన్



తిరుమల, యదార్థవాది ప్రతినిధి, ఫిబ్రవరి 09: శ్రీ వేంకటేశ్వర స్వామిని దర్శించుకున్న హీరోయిన్ శ్రద్ధా శ్రీనాథ్. ఆదివారం తెల్లవారుజామున శ్రీవారి సుప్రభాత సేవలో ఆమె పాల్గొన్నారు. కాగా శ్రీవారి దర్శనార్థం తిరుమలకు వచ్చే భక్తుల దాహార్తిని తీర్చే టీటీడీ జలాశయాల భద్రత ప్రశ్నార్థకంగా మారింది. గత వైసిపి ప్రభుత్వంలో నిర్లక్ష ధోరణి కారణంగా లీకేజీలు, పగుళ్లు, తుప్పుపట్టిన గేట్లతో డ్యాముల పరిస్థితి ఆందోళన గురైంది. కూటమి ప్రభుత్వం ఏర్పాటైన తర్వాత వచ్చిన అధికారులు డ్యాముల భద్రతపై ప్రత్యేక దృష్టిసారించారు. డ్యాముల నిర్వహణలో పూర్తి పరిజ్ఞానం ఉన్న అధికారులు టీటీడీలో లేకపోవడంతో వాటి మరమ్మతుల కోసం కేంద్ర జల సంఘాన్ని టీటీడీ సంప్రదించింది. భక్తులకు నీటి అవసరాలను తీర్చేందుకు తిరుమలలో మొత్తం ఐదు డ్యాములున్నాయి. 1960 వరకు చిన్నపాటి చెరువులు, గుంతలపై ఆధారపడే టీటీడీ తొలిసారిగా 1963లో గోగర్భం డ్యామును, 1983లో పాపవినాశనం డ్యామును నిర్మించింది. ఏటా భక్తుల సంఖ్య పెరుగుతూ.. నీటి కొరత ఏర్పడుతున్న క్రమంలో 2002లో ఆకాశగంగ, 2011లో జంట ప్రాజెక్టులుగా పిలిచే కుమారధార, పసుపుధార డ్యాములను నిర్మించారు. వీటి మొత్తం నిల్వ సామర్థ్యం 0.05407 టీఎంసీ (14,303 లక్షల గ్యాలన్లు)లు అయితే గోగర్భం డ్యాము నిర్మించి 62 ఏళ్లు, పాపవినాశనం నిర్మించి 42 ఏళ్లు, ఆకాశగంగ డ్యాం నిర్మించి దాదాపు 23 ఏళ్లు గడుస్తున్న నేపథ్యంలో చాలా వరకు దెబ్బతిన్నాయి. ఈ క్రమంలో వాటిని సమర్థంగా నిర్వహించేందుకు అనుభవం కలిగిన నీటి పారుదల శాఖ సహకారం తీసుకోవాలని టీటీడీ నిర్ణయించింది. టీటీడీ కోరిన మేరకు కేంద్ర జలసంఘం డ్యాం భద్రత విభాగం డైరెక్టర్‌తో పాటు రాష్ట్ర నీటిపారుదల శాఖ అధికారులు తిరుమలలోని జలాశయాలను కొద్ది నెలల క్రితం గోగర్భం, ఆకాశగంగ, పాపవినాశనం డ్యాముల్లో లీకేజీలతో పాటు పాడైన గేట్లను పరిశీలించారు. వాటి స్థానంలో నూతన గేట్లు, పటిష్టమైన అనకట్ట ఏర్పాటు చేయాలని ఈ బృందం టీటీడీకి ఇప్పటికే నివేదిక సమర్పించింది. ఇక.. కుమారధార, పసుపుధార డ్యాముల్లోనూ టెక్నాలజీకి సంబంధించి పలు యంత్రాలు ఏర్పాటు చేసుకోవాలని తెలిపింది.

## నక్సల్స్ రహిత దేశంగా భరత్

మొదటిపేజీ తరువాయి...

దేశాన్ని నక్సల్స్ రహితంగా మార్చే దిశగా భద్రతాదళాలు భారీ విజయాన్ని సాధించాయని అన్నారు. వచ్చే ఏడాది మార్చినాటికి నక్సలిజాన్ని పెకిలించి వేస్తామని 'ఎక్స్' వేదికగా తెలిపారు. ఛత్తీస్‌గఢ్‌లో చేపట్టిన భారీ ఆపరేషన్‌లో 31 మంది మావోయిస్టులను భద్రతాబలగాలు మట్టుబెట్టాయని, అదేవిధంగా పెద్దఎత్తున ఆయుధాలు, మందుగుండు సామగ్రిని స్వాధీనం చేసుకున్నాయని, మానవత్వానికి వ్యతిరేకమైన నక్సలిజాన్ని అంతం చేసే ప్రయత్నంలో ఇద్దరు జవాన్లనూ కోల్పోయరాణి, ఈ అమరవీరులకు దేశం ఎల్లప్పుడూ రుణపడి ఉంటుందని అయన అన్నారు. 2026 మార్చి 31 నాటికి దేశంలో నక్సలిజాన్ని పూర్తిగా నిర్మూలిస్తామనే సంకల్పాన్ని కూడా పునరుద్ఘాటిస్తున్నాను. దేశంలోని ఏ పౌరుడూ దాని కారణంగా ప్రాణాలు కోల్పోకూడదని అమిత్ షా పేర్కొన్నారు. భద్రతాబలగాల ధైర్యసాహసాలను ప్రశంసిస్తున్నట్లు ఛత్తీస్‌గఢ్ సీఎం విష్ణుదేవ్ సాయ్ తెలిపారు. తాము అధికారంలోకి వచ్చినప్పటినుంచి నక్సల్స్‌కు వ్యతిరేకంగా బలంగా పోరాడుతున్నట్లు మీడియాతో పేర్కొన్నారు. ఇదిలా ఉండగా.. తాజా ఎదురుకాల్పుల ఘటనలో మరో ఇద్దరు జవాన్లకు గాయాలు కాగా.. వారిని రాయ్‌పూర్‌కు తరలించి, చికిత్స అందిస్తున్నట్లు అధికారులు వెల్లడించారు. ఛత్తీస్‌గఢ్ చరిత్రలోనే రెండో భారీ ఎన్‌కౌంటర్‌గా దీన్ని పేర్కొంటున్నారు.

సంస్కృత సంఘమైన ప్రయాగరాజ్ లో మహాకుంభమేళా జరుగుతున్న సమయంలోనే కాళేశ్వరంలోని త్రివేణి సంగమంలో మహాకుంభాభిషేక ఘట్టం ఆవిష్కృతం కావడం గొప్ప అనుభూతినిచ్చిందని మంత్రి తెలిపారు. రాబోయే రోజుల్లో మే 15 నుంచి 26 వరకు నిర్వహించనున్న సరస్వతి నది పుష్కరాలను అత్యంత వైభవోపేతంగా నిర్వహించనున్నట్లు తెలిపారు. పూజా కార్యక్రమాల అనంతరం

ఆలయానికి వచ్చిన భక్తులతో మంత్రి సురేఖ మాట్లాడారు. పలువురు కోరిక మేరకు వారితో సెల్ఫీలు దిగారు. ఈ కార్యక్రమంలో దేవాదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజా రామయ్యర్, అర్జేసీ రామకృష్ణారావు తదితరులు పాల్గొన్నారు.

# మరో భారీ ఎన్‌కౌంటర్

మొదటిపేజీ తరువాయి...

మృతుల సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉన్నట్లు సమాచారం. ఛత్తీస్‌గఢ్ చరిత్రలోనే రెండో భారీ ఎన్‌కౌంటర్‌గా దీన్ని పేర్కొంటున్నారు. గతంలో జరిగిన ఎదురుకాల్పుల్లో 41 మంది మావోయిస్టులు మృతి చెందారు. ఛత్తీస్‌గఢ్‌లో మరో భారీ ఎన్‌కౌంటర్ చోటుచేసుకుంది. ఈ ఘటనపై బస్తర్ ఐజీ పి.సుందర్‌రాజు స్పందించారు. ఎదురుకాల్పుల్లో 31 మంది మావోయిస్టులు మరణించినట్లు ధ్రువీకరించారు. ఈ ఎన్‌కౌంటర్‌లో ఇద్దరు జవాన్లు కూడా ప్రాణాలు కోల్పోయినట్లు తెలుస్తోంది. మరో ఇద్దరు తీవ్రంగా గాయపడ్డారని, ఘటనాస్థలంలో పెద్ద మొత్తంలో ఆయుధాలు, మందుగుండు సామగ్రిని పోలీసులు స్వాధీనం చేసుకున్నామని అన్నారు. పశ్చిమ బస్తర్ ప్రాంతంలో శుక్రవారం మావోయిస్టుల కదలికలకు సంబంధించి భద్రతా దళాలకు కీలక సమాచారం అందింది. దీంతో ఇంద్రావతీ నేషనల్ పార్క్ ప్రాంతంలో ఆదివారం తెల్లవారుజామున భద్రతా దళాలు యాంటీ మావోయిస్టు ఆపరేషన్



చేపట్టాయి. ఈ సమయంలో కాల్పులు మొదలు కావడంతో భద్రతా దళాలు ప్రతిస్పందించాయి. ఆ ప్రదేశంలో కాల్పులు ఇంకా కొనసాగుతున్నట్లు సమాచారం..

# బాండ్ పేపర్లు బుట్టదాఖలు కావాల్సిందేనా

మొదటిపేజీ తరువాయి...



అన్ని పంటలకు బదులు కేవలం సన్న వడ్లకే బోనస్ ఇస్తామని మాట మార్చారు. మీ బోనస్ హామీ ఒక బోగస్ హామీగా మారిపోయింది. రాష్ట్ర వ్యాప్తంగా సుమారు 8,64,000 మెట్రిక్ టన్నుల దాన్యానికి సంబంధించిన 432 కోట్ల రూపాయల బోనస్ చెల్లింపులు పెండింగ్ లోనే ఉన్నాయి. వరి దాన్యం కొనుగోలు నిలిపివేసి దాదాపు 50 రోజులు గడిచిపోతున్నాయి. కానీ ఇంత వరకు రైతుల ఖాతాల్లో బోనస్ డబ్బులు జమ కాలేదు. రెండో పంటకు సిద్ధం కావాల్సిన రైతులు బోనస్ డబ్బుల కోసం ప్రభుత్వ అధికారుల చుట్టూ తిరిగాల్సిన పరిస్థితి దాపురించింది. నిన్నటికి నిన్న మహబూబ్ నగర్ జిల్లాలో ముచ్చింతల రైతులు తమ వడ్లు అమ్మి రెండు నెలలు అయినా ప్రభుత్వం బోనస్ చెల్లించడం లేదంటూ జిల్లా కలెక్టర్ ను కలిస్తే బోనస్ డబ్బులు పెండింగ్ లో ఉన్నది నిజమే, ప్రభుత్వం విడుదల ఆలస్యం అవుతుందని సమాదానం ఇచ్చారు. బహిరంగ మార్కెట్ లో 2800 రూపాయల నుండి 3000 రూపాయల ధర పలుకుతున్నా బోనస్ కోసం రైతులు ప్రభుత్వాన్ని నమ్మి దాన్యాన్ని విక్రయిస్తే, తమను ప్రభుత్వం మోసం చేసిందని రైతులు ఆందోళన చెందుతున్నారు. వరంగల్ రైతు డిక్లరేషన్ అబద్దమా..? మీరిచ్చిన బాండ్ పేపర్ బూటకమా..? సమాదానం చెప్పాలి.. కేసీఆర్ పాలనలో రైతులంతా గుండెధైర్యంతో వ్యవసాయాన్ని పండగలా చేసారు. కానీ మీ పాలనలో వ్యవసాయం దండగలా మారి రైతు ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు .మీ రైతు డిక్లరేషన్ లో ప్రకటించినట్లుగా 2 లక్షల రుణమాఫీ, ఎకరానికి 15 వేల రూపాయల రైతుభరోసా, అన్ని పంటలకు బోనస్,కౌలు రైతులకు కూడా రైతు భరోసాను 100 రోజుల్లో అమలు చేస్తానని .. దేవుళ్ళ సాక్షిగా మీరు ప్రమాణం చేసి మాట ఇచ్చారు. కానీ 420 రోజులు పూర్తైనా ఏ ఒక్కటి కూడా సంపూర్ణంగా అమలు చేయలేదు. రైతులు పడుతున్న ఇబ్బందులను చూసి వారి పక్షాన తక్షణమే హామీలు అమలు చేయాలని హరీష్ రావు తెలిపారు.

ప్రతి ప్రైవేట్ పాఠశాలలో పని చేస్తున్న ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులకు 12 నెలల వేతనం యాజమాన్యాలు ఇవ్వాలని తెలంగాణ ప్రైవేట్ ఉపాధ్యాయ సంఘం వ్యవస్థపాక రాష్ట్ర అధ్యక్షుడు బస్కూరి కేపీ కుమార్ డిమాండ్ చేశారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని ఆ సంఘ కార్యాలయంలో ఏర్పాటు చేసిన టీపియుఎస్ 2025 నూతన సంవత్సరం క్యాలెండర్ ను జిల్లా కమిటీ నాయకులతో కలిసి ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా పని చేస్తున్న ప్రైవేట్ ఉపాధ్యాయిని ఉపాధ్యాయులకు ఉద్యోగ భద్రతతో పాటు హెల్త్ కార్డులను ప్రభుత్వం మంజూరు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. ప్రైవేట్ టీచర్లపై వివిధ పాఠశాలల్లో జరుగుతున్నా దాడులను రాష్ట్ర ప్రభుత్వం అరికట్టాలని అయన కోరారు. ఏ ప్రైవేట్ పాఠశాలైన అకారణంగా ఆయా పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయులను తొలగించరాదనీ అయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమం లో జిల్లా అధ్యక్షుడు పిల్లలమర్రి కళింగం, జిల్లా ప్రధాన కార్యదర్శి ఉపేందర్, జిల్లా గౌరవ అధ్యక్షులు బచ్చలకూరి జానయ్య, జిల్లా ఉపాధ్యక్షులు మహేష్, యాదవ్, శెట్టి రాజశేఖర్, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ అర్. రమేష్, జిల్లా అధికార ప్రతినిధి ఎం.సోమరాజు, జిల్లా సంయుక్త కార్యదర్శి కంచి వెంకన్న, కట్ట%శీ%కూరి లక్ష్మణ్, జిల్లా కోశాధికారి బొడ్డు బాలకృష్ణ, జిల్లా కార్యవర్గ సభ్యులు గాజుల లక్ష్మణ్, రాపర్తి నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## పంప్ హౌస్ పనులు వేగవంతం చేయాలి

**-యాసంగి పంటకు వారం రోజుల్లోగ నీళ్ల రావాలి**

**- ఇరిగేషన్ అధికారుల తో ఎమ్మెల్యే హరీష్ రావు**



సిద్ది పేట, యదార్థవాది ప్రతినిధి, ఫిబ్రవరి 9: సిద్దిపేట నియోజకవర్గం లోని నంగునూర్ మండలం ఘన్ పూర్ లో నిర్మిస్తున్న ఘన్ పూర్ పంప్ హౌస్ నిర్మాణ పనుల జాప్యం పై మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు గారు అగ్రహం వ్యక్తం చేశారు.. పనులు త్వరితగతిన పూర్తి అయ్యే విధంగా ఇప్పటికి విద్యుత్ సరఫరా అందించామని, అందుకు అవసరం అయిన భూసేకరణ చేపట్టే విధంగా చర్యలు తీసుకున్నామని పనులు ఎందుకు జరగడం లేదన్నారు.. పనులు వేగవంతం చేసి ఈ నెలకారులో పనులు పూర్తి చేసి పంప్ హౌస్ ను అందుబాటులో కి తేవాలని కోరారు. అదేవిదంగా ఇప్పటికే రంగనాయక సాగర్ కుడి కాలువ ద్వారా నీళ్ల విడుదల చేయడం జరిగిందని మండలం లోని కాలువ ల ద్వారా అన్ని చెరువులు నీళ్ల చేరే విధంగా అధికారులతో సమన్వయ కావాలని నాయకులు అందుకు చొరవ చూపి రైతులకు మేలు జరిగేల చూడాలన్నారు.

# ప్రజాస్వామిక రచయిత్రుల వేదిక

సిద్దిపేట, యదార్థవాది ప్రతినిధి, ఫిబ్రవరి 9: 16వ వార్షికోత్సవ వేడుక బోయి విజయ భారతి ప్రాంగణం (విపంచి కళానిలయం) సిద్దిపేటలో రెండవ రోజు మొదటి సెషన్ యుగపురుషుడిపై ఎందుకు విషము చిమ్ముతున్నరు? ఒంటి ఒంటి చేతు రాజ్యాంగం రాసినందుకా అనే భీమసేనపాటతో ప్రారంభించారు. మొదటి సెషన్ అంబేద్కర్ స్ఫూర్తి కవి గాయక సమ్మేళనంకి సభాధ్యక్షత వహించిన డాక్టర్ తాళ్లపల్లి యాకమ్మ ప్రారంభోపన్యాసం చేస్తూ దళిత బహుజనులను చైతన్య పరుస్తూ వచ్చిన సాహిత్యం వెనుక అంబేద్కర్ సిద్ధాంతమే దాగి ఉందన్నారు. అంబేద్కర్ స్ఫూర్తి – పాట ప్రభావము అను అంశముపై సుమారు గంట పాటు సాగిన కేంద్ర సాహిత్య యువపురస్కార తొలి గ్రహీత డాక్టర్ పసునూరి రవీందర్ ప్రసంగసం సభికుల్ని అలరించింది. ఆలోచింపజేసింది. పాట పరిణామక్రమాన్ని, చైతన్యపరిచిన విధానాన్ని వివిధ ఉద్యమాల్లో పాట ప్రభావాన్ని తెలంగాణ సాధనలో పాట గొప్పతనాన్ని అంచలవారిగా వివరించారు. పాట ఆత్మగౌరవంతో పోరుగానమును భావుటాగా ఎత్తిందని పేర్కొన్నారు. అనుకున్న లక్ష్యాలను సాధించే వరకు పాట నిద్రపోలేదు నిద్రపోనివ్వకుండా అసమానతలపై సామాజిక చైతన్యం నింపిందని కేవలం అంబేద్కర్ స్పృహ, అంబేద్కర్ స్ఫూర్తి చైతన్యమే అని వెల్లడించారు. అనంతరం వైష్ణవ శ్రీ, శ్యామల నిర్వహించిన కవి సమ్మేళనంలో సివి కుమార్, సుజాత ప్రసాద్, సిద్దెంకి యాదగిరి మొదలగు దాదాపు 30 మంది కవులు కవితా గానం చేశారు. తెలుగు సాహిత్యంలో విశేషమైన ప్రభావం చూపుతూ అంబేద్కర్ మూల గ్రంథాలను అనువాదం తో పాటు స్వతంత్ర రచనలను చేసిన బోయి విజయభారతి స్మారక సభ రెండవ సెషన్ లో షహనాజ్ బేగం నిర్వహించగా అమర జ్యోతి అధ్యక్షతన జరిగింది. బోయ విజయభారతి తెలుగు సాహిత్యానికి చేసిన కృషిని వారు రచించిన రచనలను పురాణాలను వైదిక సాహిత్యాన్ని మరో చూపులో తార్కికంగా ఏ విధంగా విశ్లేషించారో, అంబేద్కర్ స్ఫూర్తితో రచించిన రచనలను క్రోడీకరించి ప్రభావవంతంగా తిరునగరి దేవకీ దేవి ఆ మూల ఆగ్రహం ఉదాహరణలతో విశ్లేషించారు. రెండవ రోజు ముగింపు సమావేశమును బండారి సుజాత నిర్వహించగా పి రాజ్యలక్ష్మి సభాధ్యక్షత వహించారు. ఈ రెండు రోజుల తెలుగు సాహిత్యం పై అంబేద్కర్ ప్రభావం అను అంశముపై ప్రసంగించిన వక్తల క్లుప్తంగా సోదాహరంగా వివరించారు. సామాజిక కార్యకర్త ఉద్యమకారులు కవి రచయిత విమర్శకులు డాక్టర్ జిలుకర శ్రీనివాస్ గారు ప్రసంగిస్తూ అంబేద్కర్ స్ఫూర్తి తెలుగు సాహిత్యం పై విరివిగా ప్రభావం చూపిందని రాజ్యాంగం స్థానంలో మరో రాజ్యాంగాన్ని ఊహించలేమని ఒకవేళ అమలుపరిచినట్లయితే అనాగరిక మతమౌఢ్యం పెచ్చరిల్లిపోతుందని పేర్కొన్నారు. మనిషిని మనిషిగా చూసింది రాజ్యాంగం స్త్రీలకు వివక్ష లేని విస్తృతిని ఆత్మగౌరవాన్ని అందించింది డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ఆలోచన విధానం. రాజ్యాంగం అంటే పార్లమెంటు అసెంబ్లీ లు కావు స్వేచ్ఛ సమానత్వాన్ని సమర్థవంతంగా నిర్వహించేలా కృషి చేయడం. పౌరులకు అందరికీ సమానత్వాన్ని ఆత్మ గౌరవాన్ని అందజేసింది డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ అందించిన రాజ్యాంగం అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమములో ఆత్మీయ అతిథిగా డాక్టర్ సిద్దెంకి యాదగిరి ప్రసంగిస్తూ ప్రజా రచయిత్రుల వేదిక మనంలో మనముగా ప్రారంభమై 2010 విశాఖపట్నం కేంద్రంగా ప్రజాస్వామిక రచయిత్రుల వేదికగా పురుడు పోసుకొని 16వ వార్షికోత్సవాన్ని సిద్దిపేటలో నిర్వహించడం అభినందనీయం ఆదర్శనీయం అని




పేర్కొన్నారు. సభలు సమావేశాలు నిర్వహిస్తూ కొత్త రచయిత్రులను ప్రోత్సహిస్తూ సమాజ చైతన్యానికి సాహిత్యం ఎలా ప్రేరకంగా ఉంటుందో తెలియజేయడానికి కార్యశాలలు నిర్వహిస్తుందని వివరించారు. ఇప్పుడు ఎదురవుతున్న అసహనపు జ్వాలల్ని అడ్డుకోవాలంటే అంబేద్కర్ ఇచ్చిన సిద్ధాంతమే ఆయువు పట్టుఎంచుకోవడం సంతోషదాయకం అని పేర్కొన్నారు. కోశాధికారి కొమర్రాజు రామలక్ష్మి పేరుపేరునా సభికులకు సహకరించిన ప్రతి ఒక్కరికి, ఆత్మీయంగా ఆదరించిన సిద్దిపేట ప్రజలకు కృతజ్ఞతలు తెలియజేసి 16వ వార్షికోత్సవ వేడుకలు ముగించారు. ఈ కార్యక్రమంలో కేఎన్ మల్లీశ్వరి, కే రంగాచారి, పి. శంకర్, పప్పుల రాజిరెడ్డి, సత్తయ్య మొదలగు వారు పాల్గొన్నారు.

వైరల్ అయింది. దాంతో వివాదం మరింత ముదిరింది.సీఎం బీరేన్ సింగ్ వ్యాఖ్యలతో సంబంధం ఉన్న ఆడియో టేపులు లీక్ అయ్యాయని ఆరోపిస్తూ.. కుకీ ఆర్గనైజేషన్ ఫర్ హ్యూమన్ రైట్స్ ట్రస్ట్ సుప్రీంకోర్టును ఆశ్రయించింది. దాంతో.. ఈ ఇష్యూని సీరియస్‌గా తీసుకొని సుప్రీం ధర్మాసనం విచారణ చేపట్టింది. లీక్ అయిన ఆడియో క్లిప్‌లను.. హైదరాబాద్‌లోని స్వతంత్ర ఫోరెన్సిక్ ల్యాబ్.. ట్రూత్ ల్యాబ్స్ పరిశీలించింది. అందులోని వాయిస్.. సీఎం బీరెన్ సింగ్ గొంతుతో 93 శాతం మ్యాచ్ అయిందని.. కుకీ హ్యూమన్ రైట్స్ ట్రస్ట్ తరఫు న్యాయవాది ప్రశాంత్ భూషణ్ కోర్టుకు రిపోర్ట్ ఇచ్చారు. అదే.. ఇప్పుడు సంచలనం సృష్టిస్తోంది.కేంద్రం తరఫున వాదనలు వినిపిస్తున్న సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా.. ఈ రిపోర్ట్‌పై అభ్యంతరం వ్యక్తం చేశారు. వైరల్ అయిన ఆడియో క్లిప్‌పై.. కేంద్ర ఫోరెన్సిక్ ల్యాబ్ పరిశీలనకు 3 వారాల గడువు కావాలని కోరారు. ఇలాంటి పిటిషన్ దాఖలు చేయడం వెనుక కుకీ హ్యూమన్ రైట్స్ ట్రస్ట్ ఉద్దేశాన్ని సైతం ప్రశ్నించారు. వారికి సైద్ధాంతిక ధోరణులు, వేర్పాటువాదుల రకాలు ఉన్నాయని మెహతా వాదించారు. పిటిషనర్ ఉద్దేశం కేవలం ఇప్పుడున్న సున్నితమైన అంశాన్ని మరింత మరిగించడమేనన్నారు. పైగా.. ఈ కేసుని మణిపూర్ హైకోర్టు విచారించాలని ఆయన కోరుతున్నారు. అయితే.. ఈ కేసుని.. తాము విచారించాలా? మణిపూర్ హైకోర్టు విచారించాలా? అనేది తదుపరి విచారణలో నిర్ణయిస్తామని సుప్రీం ధర్మాసనం తెలిపింది.పూర్తి వాదనలు విన్న తర్వాత? సీఎం బీరెన్ సింగ్ ఆడియోకు సంబంధించి ఫోరెన్సిక్ రిపోర్ట్ అందించాలని.. భారత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సంజీవ్ ఖన్నా, జస్టిస్ సంజయ్‌కుమార్ నేతృత్వంలోని ధర్మాసనం.. ప్రభుత్వ ఫోరెన్సిక్ లాబొరేటరీ అథారిటీకు ఆదేశాలు జారీ చేసింది. ఈ అంశంపై తదుపరి విచారణను మార్చి 24కు వాయిదా వేసింది. వాస్తవానికి.. ఏడాదిన్నర కాలంగా మణిపూర్‌లో ఉద్రిక్త పరిస్థితులు కొనసాగుతూనే ఉన్నాయి.మెయితీలు, కుకీల మధ్య రేగిన ఘర్షణల్లో ఇప్పటివరకు 250 మంది వరకు ప్రాణాలు కోల్పోయారు. వేలాది మంది నిరాశ్రయులయ్యారు. ఇప్పటికీ.. ఆ రాష్ట్రం అట్టుడుకుతూనే ఉంది. హింసని నిలువరించేందుకు ప్రభుత్వం అన్నిరకాలుగా ప్రయత్నిస్తోంది. ఓ వైపు సర్కార్ చర్యలు కొనసాగుతున్నా.. హింసను పూర్తిగా అణచివేయడంలో పూరి స్థాయిలో విఫలమవుతున్నారనే అభిప్రాయాలున్నాయి. ఇదే సమయంలో.. హింసను ప్రేరేపించేలా ముఖ్యమంత్రి బీరెన్ సింగ్‌పై ఆదేశాలిచ్చారంటూ వచ్చిన ఆరోపణలు.. ఈ సమస్యని మరింత క్లిష్టంగా మార్చాయి.రాష్ట్ర ముఖ్యమంత్రిగా ఉంటూ.. హింసాగ్నిని చల్లార్చేందుకు, శాంతిభద్రతల్ని కాపాడేందుకు ప్రయత్నించాల్సిన సమయంలో.. ఓ వర్గానికి కొమ్ము కాస్తూ.. వారి పట్ల సానుకూలతను వ్యక్తం చేయడం, హింసను ప్రేరేపించేలా ఆదేశాలిచ్చారనే ఆరోపణలు.. ఇప్పుడు దేశ రాజకీయ వర్గాల్లో దుమారం రేపుతున్నాయి. మణిపూర్‌లో రెండు వర్గాల మధ్య నెలకొన్న వైషమ్యాలు, హింస ఏ స్థాయికి చేరాయో అంతా చూశాం. ఇలాంటి సమయంలో.. సీఎం బీరేన్ సింగ్ చర్యలు మరింత హింసను పెంచేలా చేశాయనే వాదనలు వినిపిస్తున్నాయి.పైకి అంతా ప్రశాంతంగానే కనిపిస్తున్నా.. మణిపూర్ ఇంకా మండుతూనే ఉంది. అక్కడి వాతావరణమంతా.. నివురుగప్పిన నిప్పులానే ఉంది. ఘర్షణలు తగ్గినప్పటికీ.. మెయితీ, కుకీ, నాగ తెగల ప్రజలు కలిసి జీవించాలనే కల.. కొన్ని నెలల కిందటే చెదిరిపోయింది. పరస్పర విశ్వాసం కోల్పోయిన అక్కడి ప్రజలు నిస్సహాయంగా మారారు. హింసాత్మక అల్లర్లు ఆగిపోయి ఏడాదిన్నర దాటినా.. మణిపూర్‌లో ఎలాంటి మార్పూ కనిపించడం లేదు. ఇంకా.. మెయితీలు, కుకీ తెగలు రగిలిపోతూనే ఉన్నాయి. ఇంతలోనే.. సీఎం బీరేన్ సింగ్ పేరుతో ఆడియో క్లిప్ వైరల్ అవడం.. అందులో మెయితీలకు సానుకూలంగా మాట్లాడారనే ఆరోపణలతో.. హీట్ మరింత పెరిగింది. ఈ పరిస్థితుల నుంచి మణిపూర్ ఎప్పటికి బయటపడుతుందన్నదే ఇప్పుడు అంతుచిక్కని ప్రశ్నగా మారింది.మెయితీలు, కుకీ తెగల మధ్య భూమి, పలుకుబడి విషయంలో మొదలైన వివాదం.. రెండు జాతుల మధ్య హింసకు దారితీసింది. అది కాస్తా.. రాష్ట్రాన్ని అగ్నిగుండంలా మార్చేసింది. ఈ భయానక పరిస్థితుల్ని భారత్ మొత్తం చూసింది. ఇప్పటికీ.. మణిపూర్‌లో ఆ రెండు తెగల మధ్య అంతర్యుద్ధం కొనసాగుతూనే ఉంది. ఏడాదిన్నర కిందట అక్కడ అల్లర్లు చెలరేగినప్పుడు.. ఇండియన్ ఆర్మీ, పారామిలిటరీ బలగాలు, పోలీసులు.. హింసను ఆపేందుకు ఎంత ప్రయత్నించినా.. ఆ మంటలు చల్లారలేదు. ఆ సమయంలోనే పోలీసుల ఆయుధాల్ని దొంగిలించారు. అలా.. రెండు తెగల మధ్య ఘర్షణ.. మరింత హింసాత్మకంగా మారింది.మణిపూర్‌లో సంక్షోభం తలెత్తేందుకు అనేక కారణాలు ఉన్నాయి. సుమారు 35 గిరిజన తెగలున్నా.. ప్రధాన తెగలు మూడే. అవే.. మెయితీ, కుకీ, నాగ తెగలు. మణిపూర్ మొత్తం జనాభా 33 లక్షలు ఉంటే.. అందులో 53 శాతం మెయితీలే ఉన్నారు. వీరంతా.. రాష్ట్రం మధ్యలోని ఇంఫాల్ లోయలో నివసిస్తున్నారు. పైగా.. మణిపూర్‌లో ప్రభావవంతమైన వర్గంగా ఉన్నారు. ఈ కుకీ, నాగాతో పాటు ఇతర తెగలన్నీ కలిపి.. 47 శాతంగా ఉన్నారు. వీరంతా.. ఇంఫాల్ లోయ చుట్టూ ఉన్న కొండ ప్రాంతాల్లో నివసిస్తున్నారు. ప్రస్తుతం.. ఎస్సీ, ఓబీసీ హోదాతో ఉన్న మెయితీలు, నాగా, కుకీల మాదిరిగానే.. తమకు కూడా ఎస్టీ హోదా కావాలని కొన్నేళ్లుగా డిమాండ్ చేస్తున్నారు. ఇదే.. వివాదానికి దారితీసింది. మణిపూర్‌ని అట్టుడికిపోయేలా చేసింది.మెయితీల డిమాండ్‌కు సంబంధించి.. రాష్ట్ర ప్రభుత్వం తన అభిప్రాయాన్ని తెలపాలని.. మణిపూర్ హైకోర్ట్ ఆదేశించింది. దీనిపై.. అప్పటికి ప్రభుత్వం స్పందించలేదు. ఒకవేళ.. మణిపూర్ సర్కార్ మెయితీలకు సానుకూలంగా స్పందిస్తే.. తమకు నష్టం జరుగుతుందని కుకీ, నాగ తెగలకు చెందిన వారు ఘర్షణ పడటంతో హింస మొదలైందనే వాదనలున్నాయి. ఇప్పటికే.. ప్రభుత్వంలో, సమాజంలో బాగా పలుకుబడి ఉన్న మెయితీల ప్రాబల్యాన్ని మరింత బలోపేతం చేస్తే.. కుకీలు ఎక్కువగా ఉండే కొండ ప్రాంతాల్లో భూములు కొనేందుకు, అక్కడే స్థిరపడేందుకు వారికి అనుమతించినట్లవుతుందని.. కుకీలు వ్యతిరేకిస్తున్నారు.అదీగాక.. 53 శాతం ఉన్న మెయితీల చేతుల్లో 10 శాతం భూమి ఉంటే.. 47 శాతం ఉన్న నాగ, కుకీ, ఇతర తెగల చేతుల్లో 90 శాతం భూమి ఉంది. ఇంఫాల్ లోయలో పెరుగుతున్న జనాభా, తరుగుతున్న వనరులు, నిరుద్యోగం, వలసలు, ఇతర కారణాలతో మెయితీలు కూడా కొండ ప్రాంతాలకు విస్తరించాలనుకుంటున్నారు. కానీ.. ఇప్పుడున్న చట్టాల ప్రకారం ఎస్టీలు మాత్రమే కొండ ప్రాంతాల్లో భూముల్ని కొనుగోలు చేయాలి. అందువల్ల.. తమకు కూడా షెడ్యూల్డ్ తెగ హోదా కల్పించాలనేది మెయితీల డిమాండ్. దీనిని.. కుకీ, నాగ తెగలు వ్యతిరేకిస్తున్నాయి.కుకీ తెగ ఆందోళనకు ఇతర కారణలూ ఉన్నాయి. మణిపూర్ ప్రభుత్వం డ్రగ్స్‌పై చేపట్టిన యుద్ధంతో.. తమ కమ్యూనిటీలను సమూలంగా నాశనం చేయాలని చూస్తోందని ఆరోపిస్తున్నారు. మయన్మార్ నుంచి పెరిగిన అక్రమ వలసలు కూడా ఉద్రిక్తతల్ని మరింత పెంచాయి. పెరుగుతున్న జనాభాతో.. రాష్ట్రంలో భూ వినియోగంపై ఒత్తిడి పెరిగింది. ఇలా.. అనేక కారణాలున్నాయి. అయితే.. అల్లర్లు చెలరేగిన తర్వాత.. అవి హింసాత్మకంగా మారేందుకు దారితీసిన పరిణామాలేంటనేదే ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది. ఈ వ్యవహారం ఇప్పుడు.. సీఎం మెడకే చుట్టుకునేలా ఉందనే అభిప్రాయాలు కూడా వ్యక్తమవుతున్నాయి. మెయితీలకు అనుకూలంగా పనిచేసిందెవరు? కుకీ తెగకు వ్యతిరేకంగా నిలిచిందెవరు? సీఎం బీరేన్ సింగ్ ఆడియోలో నిజమెంత? అనేది తెలిస్తే గానీ.. ఈ సంక్షోభానికి ఎప్పుడు ఫుల్ స్టాప్ పడుతుందనే దానిపై స్పష్టత రాదంటున్నారు.

తిరువనంతపురం, యదార్థవాది ప్రతినిధి, ఫిబ్రవరి 9: సామాజిక న్యాయం కాంగ్రెస్ విధానం దళిత, ఓబీసీ, గిరిజన మైనారిటీ లకు సామాజిక న్యాయం చేస్తామని మా నాయకుడు రాహుల్ గాంధీ అభయం ఇచ్చారు. సమగ్ర కుల సర్వే చేసిన తొలి రాష్ట్రం తెలంగాణ దానిని అసెంబ్లీలోను ప్రవేశపెట్టాం జనాభా దామాషా ప్రకారం వనరులు సమకూర్చుతాం.. ఎస్సీ వర్గీకరణ కోసం 30 ఏళ్లుగా మాదిగ సోదర సోదరీమణులు పోరాడుతూనే ఉన్నారు.. సుప్రీం కోర్టు తీర్పు వచ్చిన తర్వాత వర్గీకరణ చేపట్టాలని ప్రజా ప్రభుత్వం 2024 ఫిబ్రవరి 4న నిర్ణయం తీసుకున్నాం..మళ్ళీ 2025 ఫిబ్రవరి 4న శాసనసభ సమావేశం ఏర్పాటు చేసి అమలకు తీర్మానం చేశాం రాష్ట్రాలలో పోలిస్తే దక్షిణాది రాష్ట్రాలు మెరుగ్గా ఉన్నాయని, సంక్షేమ ఫలాలు సవ్యంగా అందుతున్నాయని, అందుకే దక్షిణాది రాష్ట్రాలను శిక్షిస్తారఅని రేవంత్ ప్రశ్నించారు. కేరళ రాష్ట్రంలోని తిరువనంతపురంలో ఏర్పాటు చేసిన మాతృభూమి ఇంటర్నేషనల్ ఫెస్టివల్ ఆఫ్ లెటర్స్ సదస్సులో ముఖ్యమంత్రి మాట్లాడుతూ రాజ్యాంగం కల్పించిన గ్యారంటీలను హక్కులను రక్షించేందుకు దక్షిణాది రాష్ట్రాలు ఏకధాటిపై రావాలని పిలుపునిచ్చారు. తెలంగాణ రైసింగ్ నినాదం మాత్రమే కాదని నాలుగు కోట్ల తెలంగాణ ప్రజల స్వప్నమని ఆయన అన్నారు. తెలంగాణను దేశంలోనే కాదు ప్రపంచం లోనే అత్యుత్తమ రాష్ట్రంగా నిలపాలని తాను అకాంక్షిస్తున్నానని అన్నారు. తెలంగాణ రైసింగ్ విజన్ 2050 పై దక్షిణాది రాష్ట్రాలు ఎందుకు కలిసి పనిచేయాలని అంశంపై ముఖ్యమంత్రి రేవంత్ వివరించారు.

# బీసీ కులగణన తప్పుల తడక

కరీంనగర్, యదార్థవాది ప్రతినిధి, రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన కులగణన పూర్తిగా తప్పుల తడక అని మున్నూరు కాపు సంఘం కొండ దేవయ్య పెర్కొన్నారు. కరీంనగర్ ప్రెస్‌భవన్‌లో విలేఖర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా 30 లక్షల కాపులున్నప్పటికి ఇప్పుడు కేవలం 13 లక్షల 60వేలు మాత్రమే ఉన్నట్లుగా చూపించడం సరికాదన్నారు. 2014లో చేసిన సర్వేలో 28లక్షల మున్నూరు కాపులున్నట్లు సర్వేలు వెల్లంచడగా ఇప్పుడు తప్పుడు లెక్కలు చూపిస్తు ప్రభుత్వం తన పబ్బం గడుపుకోవాలని చూస్తుందని ఆయన ఆరోపించారు. చల్లా హరిశంకర్ మాట్లాడుతూ సమగ్ర సర్వే సరిగ్గా నిర్వహించలేదని, బీసీ కుల గణన పూర్తిగా తప్పని ప్రస్తుత సర్వేలో 15లక్షల మందిని తగ్గించి చూపించారని ఆయన ఆరోపించారు. బీసీలు రాజకీయంగా ఎదుగుతున్నరనే అక్కసుతో కాంగ్రెస్ ప్రభుత్వం బీసీల పట్ల వివక్ష చూపుతుందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం బీసీల హక్కులను కాలరాసే ప్రయత్నం చేస్తుందని ఆయన ఆరోపించారు. సర్వే తిరిగి చేయాలని, లేని పక్షంలో ఇందిరా పార్కు వద్ద భారీ ఎత్తున ధర్నా చేస్తామని ఆయన హెచ్చారించారు. ఈ సమావేశంలో మున్నూరుకాపు కరీంనగర్ జిల్లా ప్రధాన కార్యదర్శి నలువాల రవీందర్, రాష్ట్ర మున్నూరు కాపు యూత్ ప్రధాన కార్యదర్శి సత్తినేని శ్రీనివాస్, మున్నూరు కాపు సంఘం నాయకులు అవుల శ్రీనివాస్, మ్యాడం శివకాంత్, మహేష్, శ్రవణ్ తదితరులు పాల్గొన్నారు.

## 126 గ్రాముల ఎండు గంజాయి 274 గ్రాముల హాశిష్ ఆయిల్ స్వాధీనం

**-ఇద్దరు నిందితులను అరెస్ట్ చేసిన**
**-మహబూబాబాద్ టౌన్ సీఐ దేవేందర్**




మహబూబాబాద్, యదార్థవాది ప్రతినిధి, డబల్ బెడ్ రూం ఏరియా వద్ద టౌన్ ఎస్.ఐ విజయ్ సిబ్బంది తో కలసి పెట్రోలింగ్ నిర్వహిస్తుండగా అనుమాస్పద్దంగా (1) షేక్ జానీ, రామ చంద్ర పురం (2) నల్లా వరుణ్ , గిరి ప్రసాద్ నగర్ వ్యక్తులు ఇద్దరు గంజాయి అమ్ముటకు ప్రయత్నిస్తున్న వారి ఇద్దరని అరెస్టు చేసి వారి వద్ద నుండి 274 గ్రాముల హాశిష్ ఆయిల్ (గంజా తో తయారు చేసిన ద్రావణం )మరియు 126 గ్రాముల ఎండు గంజాయి ని పట్టుకొని వారి వద్ద నుండి 2 మొబైల్ ఫోన్స్ ,1000 రూపాయల నగదు పంచుల సమక్షం లో జప్తు చేయడం జరిగింది. ఇట్టి గంజాయి పట్టుకున్న అధికారులను సిబ్బంది ని మహబూబాబాద్ జిల్లా ఎస్పీ సుదీర్ రాంనాధ్ కేకన్ ఐపీఎస్ అభినందించడం జరిగిందని ఒక ప్రకటన ద్వారా మహబూబాబాద్ టౌన్ సిఐ దేవేందర్ తెలపడం జరిగింది.

## గుంజపడుగు కాంప్లెక్స్ పరిధిలోని పలు పాఠశాలలను సందర్శించిన కాంప్లెక్స్ హెచ్‌ఎంలు



మంథని, యదార్థవాది ప్రతినిధి, పెద్దపెల్లి జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష ఆదేశాల మేరకు మంథని మండలంలోని గుంజపడుగు కాంప్లెక్స్ పరిధిలోని వివిధ పాఠశాలలను శనివారం కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు, జిల్లా రిసోర్స్ పర్సన్స్ సందర్శించారు. వివిధ పాఠశాల లోని విద్యార్థులు అంగ్లము మరియు తెలుగు లో విద్యార్థుల కనీస సామర్థ్యాలు చదవడం రాయడం ఎంతవరకు సాధించారో పరిశీలించారు. అలాగే గణితంలో చతుర్విధ ప్రక్రియలు ఎలా చేస్తున్నారో కూడా పరిశీలించారు. విద్యార్థులు చదవడం అనే సామర్థ్యాన్ని పెంపొందించుటకు మధ్యాహ్నం 7 వ మరియు 8 వ కాలాంశమానంలో విద్యార్థులను దత్తత తీసుకొని పిల్లల్లో చదవడం నేర్పించుచున్నారా లేదా అని పరిశీలించారు. కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులకు కొన్ని సలహాలు అందించారు.మార్చి నెల చివరి వరకు ప్రతి పాఠశాలలో 80 శాతం చదవడం గణితంలో చతుర్విధ ప్రక్రియలు రావాలని సూచించారు.ఇట్టి సంఘర్షణలో ఎంఈఓ దాసరి లక్ష్మి,కాంప్లెక్స్ హెచ్‌ఎం లు డాక్టర్ సురేష్, ఎం శ్రీనివాస్, ఎం ఎం ఓ హరిప్రసాద్,రిసోర్స్ పర్సన్స్ ప్రవీణ్, సంపత్ రెడ్డి, దేవేందర్ రెడ్డి, ప్రభాకర్ రెడ్డి, రవి, సిఆర్పిలు మల్లయ్య, రాధిక పాల్గొన్నారు.

# ఎన్నికల సిబ్బందికి నియామాక ఉత్తర్వులు

జయశంకర్ భూపాలపల్లి, యదార్థవాది ప్రతినిధి, గ్రామపంచాయతీ, మండల, జిల్లా పరిషత్ ఎన్నికల విధులు నిర్వహించు సిబ్బందికి నియామక ఉత్తర్వులు జారీ చేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. శనివారం ఐడిఓసి కార్యాలయంలో గ్రామ పంచాయతి, మండల, జిల్లా ప్రజా పరిషత్తు ఎన్నికలు నిర్వహణకు సిబ్బంది నియామకం, శిక్షణా కార్యక్రమాలు నిర్వహణ తదితర అంశాలపై రెవెన్యూ, పంచాయతి రాజ్, మాస్టర్ ట్రైనర్లుతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో గ్రామపంచాయతీ, మండల, జిల్లా పరిషత్ ఎన్నికల నిర్వహణకు సంబంధించిన అన్ని ఏర్పాట్లు సమర్ధవంతంగా సాగేందుకు అవసరమైన సిబ్బంది నియామకం చేపట్టి, వారికి శిక్షణ కార్యక్రమాలు నిర్వహించాలని ఆదేశించారు. ఎన్నికల ప్రక్రియ పారదర్శకంగా, నిష్పక్షపాతంగా, సజావుగా నిర్వహించుటకు సిబ్బందికి శిక్షణ అత్యంత కీలకమని తెలిపారు. ఎన్నికల విధుల్లో పాల్గొనే ప్రతి ఉద్యోగి తన బాధ్యతలను సమగ్రంగా అర్థం చేసుకుని, సక్రమంగా విధులు నిర్వహించడానికి శిక్షణ కార్యక్రమాలు అత్యంత ముఖ్యమని తెలిపారు. ఎన్నికల విధులకు అవసరమైన సిబ్బందిని సకాలంలో నియమించి, వారికి విధుల నిర్వహణ ప్రక్రియపై ఎన్నికల సంఘం మార్గదర్శకాలను వివరించాలని సూచించారు. శిక్షణ కార్యక్రమాలను విజయవంతంగా నిర్వహించేందుకు భూపాలపల్లి, కాటారం డివిజన్లు వారిగా షెడ్యూల్ తయారు చేయాలని పేర్కొన్నారు. ఎన్నికలు నిర్వహణపై సిబ్బంది సమగ్రమైన అవగహన కలిగి ఉండాలని, అపుడే ఎన్నికలను ఎలాంటి పొరపాటుకు తావులేకుండా పకడ్బందీగా నిర్వహించడానికి అవకాశం ఉంటుందని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ స్పష్టం చేశారు. ఈ సమావేశంలో కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, డిపిఓ నారాయణరావు, భూపాలపల్లి ఆర్డీఓ రవి, అన్ని మండలాల ఎంపీడీఓలు, మాస్టర్ ట్రైనర్లు తదితరులు పాల్గొన్నారు.



**మొదటిపేజీ తరువాయి...**

ఎలాంటి ఆధారాలు లేకుండా బీసీ కులగణనను తప్పుల తడక అంటున్నాడని టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్‌గౌడ్ అన్నారు. ఎంతో శాస్త్రీయంగా లక్షకుపైగా సిబ్బందిని పెట్టి ఇల్లిల్లూ పరిశీలించి దేశానికే ఆదర్శంగా కులగణన చేపట్టామని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి పేరు వస్తుంటే అది భరించలేక కేటీఆర్ ఏదేదో మాట్లాడుతున్నారని, రాహుల్ గాంధీ ఆదేశానుసారం రాష్ట్రంలో కులగణన సర్వేను కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తి చేసిందని చెప్పారు. 2014లో సమగ్ర కుటుంబ సర్వే చేసి కనీసం ఆ లెక్కలను కూడా బయటకు చెప్పలేని అప్పటి భారాస ప్రభుత్వం ఇప్పుడు మాట్లాడటం అవివేకమన్నారు. కులగణన సర్వేలో పాల్గొనని కేటీఆర్, ఆయన కుటుంబ సభ్యులు రీ- సర్వే గురించి మాట్లాడటం విడ్డూరంగా ఉందని విమర్శించారు. పదేళ్ల భారాస పాలనలో బీసీలకు తీరని అన్యాయం జరిగిందని అన్నారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో పోటీ చేయడానికి భారాస పార్టీకి అభ్యర్థులు లేరని, పార్లమెంట్ ఎన్నికల మాదిరిగానే ఎమ్మెల్సీ ఎన్నికల్లో పరోక్షంగా భాజపాకి భారాస మద్దతిస్తోందని ఎద్దేవా చేశారు.

## జనమే వద్దనుకుంటే మేమేం చేస్తాం?



**మొదటిపేజీ తరువాయి...**

విలేకరుల సమావేశంలో చంద్రబాబు మాట్లాడారు. గుజరాత్‌లో మోదీ నిర్మించిన పునాదులపై భాజపా ఐదు సార్లు వరుసగా గెలవడం వల్లే.. ఆర్థిక సంస్కరణలు మొదలైనప్పటి నుంచి జీఎస్‌డీపీలో ఆ రాష్ట్రం 15 రెట్లు వృద్ధి సాధించిందని గుర్తుచేశారు. 1995 నుంచి 2004 వరకు వివిధ రాష్ట్రాల్లో జీఎస్‌డీపీ వృద్ధి రేటును చంద్రబాబు విశ్లేషించారు. 2019లో తెదేపా గెలిచి ఉంటే, ఏపీ గుజరాత్ కంటే ముందుగానీ, దానితో సమానంగా గానీ ఉండేదన్నారు.

## భీమిశెట్టి భాస్కరరావుకు డాక్టరేట్




కమాన్‌పూర్, యదార్థవాది ప్రతినిధి, పెద్దపెల్లి జిల్లా, రామగిరి ఖిల్లా, కృషి విజ్ఞాన కేంద్రంలో ఉద్యాన శాస్త్రవేత్తగా పనిచేస్తున్న భీమిశెట్టి భాస్కరరావు శ్రీ కొండా లక్ష్మణ్ ఉద్యాన విశ్వవిద్యాలయంలో గత ఆరు సంవత్సరాలుగా స్టడీస్ ఆన్ ప్రిపరేషన్ ఆఫ్ డ్రాగన్ ఫ్రూట్ హైలోసోరస్ పాలిసిస్ మరియు బర్నియాడ్ మిల్లెట్ బేస్డ్ కాంపోసిట్ ఫ్లోర్ బిస్కెట్స్ అనే అంశంపై డాక్టర్. ఎ. కిరణ్ కుమార్, డాక్టర్. ఎ. భగవాన్ మరియు డాక్టర్. జే. కే. దెవ్రే (మహారాష్ట్ర) సీనియర్ ప్రొఫెసర్స్ పర్యవేక్షణలో మొట్టమొదటిసారిగా డ్రాగన్ ఫ్రూట్ మరియు బర్ని మిల్లెట్స్(ఊదలు) ఉపయోగించి వివిధ నిష్పత్తులలో పరిశోధనలు చేసి బిస్కెట్స్ ను తయారు చేయడం జరిగింది. ఇప్పటివరకు వివిధ రకాల పండ్లు మరియు చిరుధాన్యాలను ఉపయోగించి బిస్కెట్స్ ను తయారు చేయడం జరిగింది, కానీ డ్రాగన్ ఫ్రూట్ పౌడర్ మరియు ఊదలను ఉపయోగించి బిస్కెట్స్ తయారు చేయడం ఇదే ప్రథమం. ఊదలలో ఉన్న తక్కువ కార్బోహైడ్రేట్స్ మరియు డ్రాగన్ ఫ్రూట్ లో ఉన్న అనేక రకమైన పోషకాలు, వ్యాధి నిరోధక కారకాలు రక్తంలోని చక్కెర స్థాయిని నియంత్రించే గుణమును కలిగి ఉండటం వలన వీటి నుండి తయారుచేసిన బిస్కెట్స్ డయాబెటిక్ పేషెంట్స్ (చక్కర వ్యాధి) కలిగి ఉన్నవారికి ఒక వరమని చెప్పుకోవచ్చు. ఈ అంశంపై పలు జాతీయ మరియు అంతర్జాతీయ స్థాయిలో పరిశోధన పత్రాలను సమర్పించారు. ఈ సందర్భంగా లైన్స్ క్లబ్ పెద్ద పెల్లి సభ్యులందరికీ డాక్టర్ భాస్కర రావు గారిని ఘనంగా సన్మానించి వారి యొక్క పరిశోధనలు సేవలు సమాజానికి ఉపయోగపడే విధంగా ఉండాలని కోరుకున్నారు ఈ కార్యక్రమంలో జిఎస్టి కోఆర్డినేటర్ డాక్టర్ అశోక్ కుమార్ రీజన్ చైర్పర్సన్ వేల్పూర్ సంపత్ రావు కోశాధికారి డాక్టర్ వినోద్ ఉపాధ్యక్షులు అతీఫ్ మాజీ అధ్యక్షుడు శ్రీనివాస్ కాంక్రీట్ శ్రీనివాస్ పాల్గొని అభినందించినారు

## వైద్య సేవలను ప్రజలు వినియోగించుకోవాలి

వసతి గృహంలో విద్యార్థులకు మౌలిక సదుపాయాలు కల్పించాలి

రైతుల సౌకర్యార్థం అందుబాటులో ఎరువులు

జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా

ముస్తాబాద్ మండలం పోత్గల్ గ్రామంలో పర్యటించిన కలెక్టర్



సిరిసిల్ల, యదార్థవాది ప్రతినిధి, ఫిబ్రవరి 9: ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్య సేవలను ప్రజలు వినియోగించుకోవాలని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా అన్నారు. ఆదివారం ముస్తాబాద్ మండలం పోత్గల్ గ్రామంలో జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా క్షేత్ర స్థాయిలో పర్యటించారు. ఈ సందర్భంగా గ్రామంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని, షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ అధ్వర్యంలో నిర్వహిస్తున్న బాలుర వసతి గృహాన్ని, వ్యవసాయ మార్కెట్ యార్డు గోదాంను, ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలను సందర్శించి, అధికారులకు పలు సూచనలు చేశారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వచ్చే పేషెంట్లకు మెరుగైన వైద్యం అందించాలని వైద్యులు, సిబ్బందికి కలెక్టర్ సూచించారు. ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రసవాలు జరిగేలా క్షేత్ర స్థాయిలో విస్తృతంగా అవగాహన కల్పించాలని కోరారు. ల్యాబ్, వార్డు, తదితర వాటిని పరిశీలించి అందుబాటులో ఉన్న పరికరాలను ఉపయోగించుకుని వైద్య సేవలు అందించాలని అన్నారు. అనంతరం గ్రామంలో షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ అధ్వర్యంలో నిర్వహిస్తున్న బాలుర వసతి గృహాన్ని క్షేత్రస్థాయిలో పరిశీలించారు. వసతి గృహంలో ఎంతమంది విద్యార్థులు ఉన్నారు? వారికి ఏ విధమైన సౌకర్యాలు కల్పిస్తున్నారు? అన్ని మౌలిక సదుపాయాలు సక్రమంగా ఉన్నాయా లేవా అనే విషయాలను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులతో మాట్లాడి సమస్యలు ఉంటే తెలపాలని కోరారు. ఉన్నత శిఖరాలను అధిరోహించడానికి చక్కగా చదువుకోవాలని విద్యార్థులకు కలెక్టర్ సూచించారు. వసతి గృహంలోని స్టోర్ రూమ్, వంటగది డార్మెట్రీలను కలెక్టర్ పరిశీలించారు. విద్యార్థులు ఆడుకోవడానికి క్రికెట్ కిట్ సమకూర్చాలని అధికారులను ఆదేశించారు. నాణ్యమైన ఆహారం అందించాలని, గ్రామంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం అధ్వర్యంలో నిర్వహిస్తున్న గోదాంను తనిఖీ చేశారు. అందుబాటులో ఉన్న ఎరువుల గురించి ఆరా తీశారు. ఇప్పటివరకు ఎంత మంది రైతులకు ఎంత ఎరువులు విక్రయించారు, వాటి ధరలు ఎంత అనే వివరాలను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. రిజిస్టర్ లను పరిశీలించారు. ఎరువుల లభ్యత గురించి రైతులు ఆందోళన చెందవద్దని, అందుబాటులో ఎరువులు ఉన్నాయని పేర్కొన్నారు. ఎరువుల లభ్యత, ధరలకు సంబంధించిన పట్టికను గోదాం బయట ఏర్పాటు చేయాలని ప్యాక్స్ కార్యదర్శిని ఆదేశించారు. చివరగా గ్రామంలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలను కలెక్టర్ పరిశీలించారు. నిర్మాణ దశలో ఉన్న తరగతి గదులు పూర్తి చేయడంలేదనే విషయాన్ని స్థానికులు కలెక్టర్ దృష్టికి తీసుకురాగా, నిర్మాణం పూర్తి చేసేందుకు తగిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఏమైనా ఇబ్బందులు ఉంటే పరిష్కరించాలని తహశీల్దార్, ఎంపీడీఓ లను కలెక్టర్ ఆదేశించారు. ఈ సందర్శనలో జిల్లా వైద్యాధికారి డా.రజిత, పిఆర్ ఈఈ సుదర్శన్ రెడ్డి, తహశీల్దార్ సురేష్, ఎంపీడీఓ బీరయ్య, మెడికల్ ఆఫీసర్ డా.గీతాంజలి, వార్డెన్ శంకర్, తదితరులు పాల్గొన్నారు.

## ఐదుగురికి కొత్త జీవితాన్ని అందించిన డాక్టరమ్మ

హైదరాబాద్, యదార్థవాది ప్రతినిధి, ఫిబ్రవరి 9: నేను మరణించిన మరి కొందరి జీవితాలకు వెలుగు నిస్తున్న మరో సంఘటన ఆదివారం జరిగింది.. వివరాల్లోకి వెళ్ళితే హైదరాబాద్ రోడ్డు ప్రమాదంలో తాను మరణించినా.. ఐదుగురికి కొత్త జీవితాన్ని ప్రసాదించింది ఆ డాక్టరమ్మ. కన్న కుమార్తెను కోల్పోయిన పుట్టెడు దుఃఖంలో కూడా అవయవాలు దానం చేసేందుకు ముందుకొచ్చి ఔదార్యం చాటుకున్నారు ఆమె కుటుంబ సభ్యులు. వివరాల్లోకి వెళితే.. ఎల్బీ నగర్‌లోని ఓ ప్రైవేటు ఆసుపత్రిలో పనిచేస్తున్న డాక్టర్ నంగి భూమిక నార్సింగ్ పీఎస్ పరిధిలో ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడ్డారు. కుటుంబ సభ్యులు వెంటనే ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ బ్రెయిన్ డెడ్ అయింది. జీవన్‌దాన్ ట్రస్ట్ చొరవతో డాక్టర్ నంగి భూమిక అవయవాలు దానం చేసేందుకు కుటుంబ సభ్యులు ముందుకొచ్చారు. దీంతో ఆమె లివర్, కిడ్నీలు, గుండె, లంగ్స్‌ను ఐదుగురికి అమర్చేందుకు వైద్యులు నిర్ణయించారు. పుట్టెడు దుఃఖంలోనూ ఔదార్యం చూపిస్తూ అవయవాలు దానం చేసేందుకు ముందుకు వచ్చిన డాక్టరమ్మ కుటుంబ సభ్యులకు సెల్యూట్ అంటూ ఆర్టీసీ ఎండీ వీసీ సజ్జనార్ ట్వీట్ చేశారు.

## చరిత్ర సృష్టించిన రోహిత్ శర్మ..

## క్రిస్ గేల్ రికార్డ్ బద్దలు..!!

మొదటిపేజీ తరువాయి...

సకీబ్ మహ్మూద్ వేసిన మరుసటి ఓవర్‌లో మరో సిక్స్ కొట్టాడు. మహ్మూద్ వేసిన ఐదో ఓవర్‌లో మరో సిక్స్ కొట్టి క్రిస్ గేల్ అత్యధిక సిక్స్‌ల రికార్డ్‌ను అధిగమించాడు. క్రిస్ గేల్ 301 వన్డే మ్యాచ్‌ల్లో 331 సిక్స్‌లు బాదగా.. రోహిత్ శర్మ 335 సిక్స్‌లత కొనసాగుతున్నాడు. ఈ జాబితాలో పాకిస్థాన్ మాజీ క్రికెటర్ షాహిద్ అఫ్రిది అగ్రస్థానంలో కొనసాగుతున్నాడు. అతను 398 మ్యాచ్‌ల్లో 351 సిక్స్‌లు కొట్టాడు. మరో 16 సిక్స్‌లు బాదితే హిట్ మ్యాన్ అతన్ని కూడా అధిగమించనున్నాడు. ఛాంపియన్స్ ట్రోఫీ పూర్తయ్యేలోపు రోహిత్ ఈ ఘనతను అందుకునే అవకాశం ఉంది. మూడు ఫార్మాట్లలో కలిపి అత్యధిక సిక్స్‌లు బాదిన జాబితాలో రోహిత్ శర్మ ఇప్పటికే అగ్రస్థానంలో కొనసాగుతున్నాడు. అతను మూడు ఫార్మాట్లలో కలిపి 626 సిక్స్‌లు కొట్టాడు. ఈ మ్యాచ్‌లో 305 పరుగుల భారీ లక్ష్యఛేధనకు దిగిన టీమిండియా.. నిలకడగా ఆడుతోంది. ముఖ్యంగా రోహిత్ శర్మ ఫామ్ అందుకున్నాడు. ఆకాశమే హద్దుగా చెలరేగుతున్నాడు. 30 బంతుల్లోనే హాఫ్ సెంచరీ పూర్తి చేసుకున్న రోహిత్ సెంచరీ దిశగా సాగుతున్నాడు. మరో ఓపెనర్ శుభ్‌మన్ గిల్(52 బంతుల్లో 9 ఫోర్లు, సిక్స్‌తో 60) హాఫ్ సెంచరీతో రాణించగా.. విరాట్ కోహ్లీ(5) తీవ్రంగా నిరాశపరిచాడు. అంతకుముందు ఇంగ్లండ్ 49.5 ఓవర్లలో 304 పరుగులకే ఆలౌటైంది. బెన్ డక్కెట్(56 బంతుల్లో 10 ఫోర్లతో 65), జోరూట్(72 బంతుల్లో 6 ఫోర్లతో 69) హాఫ్ సెంచరీలతో రాణించగా.. లియామ్ లివింగ్ స్టోన్(32 బంతుల్లో 2 ఫోర్లు, 2 సిక్స్‌లతో 41), జోస్ బట్లర్(35 బంతుల్లో 2 ఫోర్లతో 34) కీలక ఇన్నింగ్స్ ఆడారు. భారత బౌలర్లలో రవీంద్ర జడేజా(3/35) మూడు వికెట్లు తీయగా.. మహమ్మద్ షమీ, హర్షిత్ రాణా, హార్దిక్ పాండ్యా, వరుణ్ చక్రవర్తి తలో వికెట్ తీసారు.

# జోరుగా కొనసాగుతున్న భూ దందా




పరిగి, యదార్థవాది ప్రతినిధి, ఫిబ్రవరి 9: రైతుల భూములను రక్షించాల్సిన అధికారుల అన్యాయాలకు అలవాటు పడి పట్టాదారులకు తెలియకుండా పక్కోడికి, పగోడికి రిజిస్ట్రేషన్ చేస్తున్నారని పరిగి నియోజకవర్గ రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ధరణి పుణ్యమా అని కొత్త పట్టాదారు పుస్తకాలు అంటూ భూ రికార్డులో కొత్త సమస్యలు పుట్టుకొచ్చాయి. తాము పంట పొలాలను సాగు చేసుకుంటున్న రికార్డుల్లో మాత్రం మరొకరి పేర్లు రావడం, భూమిని ఎప్పుడో విక్రయించగా మళ్లీ పాత పట్టాదారు పేర్లు రావడం, భూమి కాస్తు చేస్తూ సాగులో ఉన్న రైతుల పేర్లే గల్లంతు కావడం ఇలా వేళల్లో సమస్యలు ధరణితో పుట్టుకొచ్చాయి. దీనిని అసరాగా చేసుకొని రికార్డులు సరి చేయాలని వస్తే అప్పట్లో వికారాబాద్ జిల్లాకు చెందిన ఓ కలెక్టర్ సంతకం ( థంబ్) పెట్టాలంటే మినిమం రూ.2 లక్షలు మొదలు భూమి డి మాండ్‌ను బట్టి రూ.50 లక్షల వరకు వసూలు చేశారని నేటి స్పీకర్ అనాడు బహిరంగ సమావేశాల్లో చెప్పు వచ్చిన విషయం రాష్ట్రవ్యాప్తంగా సంచలనమైంది. ప్రభుత్వాలు మారినా తహశీల్దార్ కార్యాలయాల్లో అక్రమాలు ఆగడం లేదు. అధికారుల్లో మార్పు రావడంలేదని వికారాబాద్ జిల్లా రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పరిగి నియోజకవర్గంలో రెండు తహశీల్దార్ కార్యాలయాల్లో అక్రమాలే ఇందుకు నిదర్శనం. పూడూరు తహశీల్దార్ కార్యాలయంలో మరో ట్విస్ట్: పూడూరు మండలం అంగడి చిట్టెం పల్లి గ్రామానికి చెందిన మల్ల బుచ్చయ్య, మాల్ల మల్లేశం, మల్ల అంజయ్య, చంగముల్ గ్రామానికి చెందిన నూర్జ హాన్ బేగం, ఇమ్రాన్ ఖాన్, గఫార్ ఈ అరుగురు రైతులకు సర్వే నెంబర్ 496 లో 10 ఎకరాల 22 గుంటల భూమి ఉంది. ఈ భూమిని జనవరి 3న చేవెళ్ల కు చెందిన మహమ్మద్ అబ్దుల్ బాసీద్ కు జీపీఏ ఉందని, ఆ జీపీఏ ప్రకారం పూడూరు తహశీల్దార్ కార్యాలయంలో 10 ఎకరాల 22 గంటల భూమిని గగ న్ రెడ్డి పేరుపైన రిజిస్ట్రేషన్ చేసుకున్నాడు. తమ పేర్లపై భూమి అన్లైన్ లో కనిపించడం లేదంటూ అరుగురు రైతులు 8వ తేదీన తహసీల్దార్ కార్యాలయానికి వెళ్లి ప్రశ్నించారు. దీంతో డిప్యూటీ తహశీల్దార్ కిషోర్ ఈ భూములకు సంబంధించిన రికార్డులన్నీ పరిశీలించి తాను తొందరపడి తప్పుడు జీపీఏ ఆధారంగా గగన్ రెడ్డికి రిజిస్ట్రేషన్ చేశానని ఒప్పుకున్నాడన్న విషయం తెలిసిందే. ఆ గగ న్ రెడ్డి 10 ఎకరాల 22 గుంటల భూమిని 25 డాక్యుమెంట్లుగా మరి కొందరికి రిజిస్ట్రేషన్ చేసినట్లు రైతులు తెలుసుకున్నారు. మీ భూములు మీకే తిరిగి రిజిస్ట్రేషన్ చేసి డిప్యూటీ తహశీల్దార్ తన తప్పును సరి చేసుకునేందుకు అసలు పట్టాదారులైన మల్లేశ్ పైకి జీపీ ఏ చేశాడు. డిప్యూటీ తహశీల్దార్ తన సొంత డబ్బులతో స్లాట్ బుక్ చేసి మరీ రిజిస్ట్రేషన్ చేశాడు. అక్రమాలపై విచారణ శూన్యం..: కలెక్టర్ కార్యాలయానికి కూతవేటు దూరంలో ఉన్న పరిగి, పూడూరు తహశీల్దార్ కార్యాలయాల్లో అక్రమాలకు పాల్పడుతున్న అధికారులపై చర్యలు శూన్యం అంటూ రైతులు భగ్గుమంటున్నారు. మూడేళ్లుగా పరిగి సీక్రెట్ రిజిస్ట్రేషన్ కి తెరపడలేదని.. మూడు రోజుల క్రితం జరిగిన పూడూరు ఘటనను ఎవరూ పట్టించుకుంటారని వ్యంగ్యంగా మాట్లాడుకుంటున్నారు. పరిగి తహశీల్దార్ సీక్రెట్ రిజిస్ట్రేషన్ తెర వెనుక ఉన్నది ఎవరు? పూడూరు తహశీల్దార్ కార్యాలయంలో పట్టాదారులకు తెలియకుండా రిజిస్ట్రేషన్ చేసిన అధికారులపై చర్యలు తీసుకుని రైతులకు న్యాయం చేయాలని రైతులు వేడుకుంటున్నారు. సీక్రెట్ రిజిస్ట్రేషన్ ఇంకా గుట్టుగానే..: పరిగి మండలం రాఘవపూర్ గ్రామ శివారులోని సర్వే నంబర్లు 94, 95, 96 లలో 22.26 ఎకరాల భూమిని పూడూరు మండలం తిరుమలాపూర్ గ్రామానికి చెందిన రాత్లావత్ మేఘ రాజ్, పరిగి మండలం నజీరాబాద్ తండాకు చెందిన కాట్రావత్ సుదర్శన్, అతని స్నేహితులు మరికొందరు కలిసి 2022 జూలై 6న రూ.19 లక్షలకు ఎకరా చొప్పున కొనుగోలు చేసేందుకు సిద్ధమయ్యారు. రూ.10.50 లక్షలు అడ్వాన్స్ ఇచ్చి పట్టాదారైన పల్నాటి వెం కటరాములతో అగ్రిమెంట్ చేసుకున్నారు. తీరా ఈ భూమిని పట్టాదారు మరొకరికి రిజిస్ట్రేషన్ చేసేందుకు స్లాట్ బుక్ చేయగా.. అగ్రిమెంట్ హోల్డర్లు పరిగి తహశీల్దార్ కార్యాలయం ముందు పెట్రోల్ పోసుకుని ఆత్మహత్య చేసుకునేందుకు ప్రయత్నించిన ఘటన అప్పట్లో సంచలనం సృష్టించింది. అప్పటి డీఎస్పీ, ఎస్పీ కలెక్టర్ కి ఫిర్యాదు చేసి రిజిస్ట్రేషన్ కాకుండా చూడాలని వేడుకున్నారు. ఎంత వేడుకున్నా అధికారులు మాత్రం అగ్రిమెంట్ హోల్డర్లకు అన్యాయం చేస్తూ మరొకరికి రిజిస్ట్రేషన్ చేశారంటూ బాధితులు ఆందోళనకు దిగారు. అప్పట్లో పరిగి తహశీల్దార్ కార్యాలయంలో రిజిస్ట్రేషన్ కాలేదని, తాను చేయలేదని అప్పటి తహశీల్దార్ దానయ్య చెప్పుకొని తప్పించుకున్నారు. సుమారు మూడేళ్లుగా వస్తున్న ఈ సీక్రెట్ రిజిస్ట్రేషన్ ఇంకా గుట్టుగానే ఉంది. రిజిస్ట్రేషన్ కాలేదంటూ అధికారులు చెబుతున్నా రిజిస్ట్రేషన్ పత్రాలు మాత్రం బయటకు వచ్చాయి. ఈ సీక్రెట్ రిజిస్ట్రేషన్ గుట్టు రట్టు చేయాలంటూ సీసీ ఫుటేజ్ కావాలని సమాచార హక్కు చట్టం ద్వారా దరఖాస్తు చేసినా అధికారులు మాత్రం షరా మామూలుగానే బుట్ట దాఖలు చేశారు. మూడేళ్లుగా ఈ సీక్రెట్ రిజిస్ట్రేషన్‌కు ఇంకా తెరపడలేదు. అగ్రిమెంట్ హోల్డర్ కు న్యాయం జరగలేదు.

# సర్పంచ్..ఎంపిటిసి ఎన్నికలపై బిగ్ అప్డేట్

### ఫిబ్రవరి 15 లోగా ఎస్ఈసీ కీలక ఆదేశాలు..!




హైదరాబాద్, యదార్థవాది ప్రతినిధి, ఫిబ్రవరి 9: తెలంగాణలో స్థానిక సంస్థల ఎన్నికల హడావుడి మ్మొదలైంది. పల్లెల్లో సర్పంచ్, ఎంపీటీసీగా పోటీ చేసే ఆశావాహులు ప్రచారాన్ని మ్మొదలుపెట్టారు. ఓటర్లను ప్రసన్నం చేసుకునేందుకు ఎత్తుకు పైఎత్తు వేస్తున్నారు. ఈ నేపథ్యంలో స్థానిక సంస్థల ఎన్నికలపై బిగ్ అప్డేట్ వచ్చింది. రాష్ట్ర ఎన్నికల సంఘం కీలక ఆదేశాలు జారీ చేసింది. గ్రామ పంచాయతీ, మండల, జిల్లా పరిషత్‌ల ఎన్నికల కోసం అధికారులు, సిబ్బందికి శిక్షణ పూర్తి చేయాలని ఉత్తర్వులిచ్చింది. ఈనెల 15 లోగా శిక్షణ ప్రక్రియ పూర్తి చేయాలని ఉత్తర్వుల్లో పేర్కొంది. ఈ నెల 4, 5 తేదీల్లో హైదరాబాద్‌లో ఎంపిక చేసిన అధికారులకు మాస్టర్ ట్రైనర్ల శిక్షణ పూర్తయింది. వారితో అన్ని జిల్లాల్లోని ఎన్నికల సిబ్బందికి వెంటనే శిక్షణ ప్రారంభించి.. ఈనెల 12లోగా పూర్తి చేయాలని ఎన్నికల సంఘం సూచించింది. ఇక ఎన్నికల ప్రిసైడింగ్, అసిస్టెంట్ ప్రిసైడింగ్ అధికారులకు ఈనెల 15లోపు పూర్తి చేయాలని డెడ్‌లైన్ విధించింది. మండల, జిల్లా పరిషత్ ఎన్నికల కోసం అన్ని జిల్లాల్లో పోలింగ్ కేంద్రాల ఎంపిక ప్రక్రియ కూడా ఈనెల 15లోగానే పూర్తి చేయాలని కలెక్టర్లను ఆదేశించింది. ఈ మేరకు మరో ఉత్తర్వును జారీ చేసింది. ఇప్పటికే సర్పంచ్ ఎన్నికల కోసం పోలింగ్ కేంద్రాలను గుర్తించారు. తాజాగా ఎంపీటీసీ, జెడ్పిటిసి ఎన్నికల నిర్వహణకు సైతం ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. ఈ నెల 11న ముసాయిదా కేంద్రాలను గుర్తించాలి. అదే రోజు వాటి జాబితాను ఆయా మండల పరిషత్‌ల పరిధిలో ప్రదర్శించాలి. అందులో ఏమైనా అభ్యంతరాలుంటే ఫిబ్రవరి 13 వరకు స్వీకరించి, 14న పరిష్కరించాలి. అదేరోజు జిల్లా కలెక్టర్లకు తుది ఎంపిక జాబితాను అందజేయాలి. ఫిబ్రవరి 15న ఆయా మండలాల పరిధిలో వాటిని ప్రదర్శించాలి. అని ఉత్తర్వుల్లో పేర్కొంది. కాగా ఇప్పటికే గ్రామ పంచాయతీ ఎన్నికలకు ఓటర్ల జాబితాలు సిద్ధం చేశారు. తాజాగా ఎంపీటీసీ, జడ్పీటీసీ స్థానాల కోసం విడిగా మరొక జాబితాను సిద్ధం చేయాలని రాష్ట్ర ఎన్నికల సంఘం ఉత్తర్వులు ఇచ్చింది. ఈ నెల 10లోగా ముసాయిదా సిద్ధం చేయాలని ఆదేశించింది. ఇక ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికల్లో పార్టీల సింబల్స్‌పై ఇందులో జాతీయ పార్టీలు కాంగ్రెస్, సీపీఎం, ఆమ్‌ఆద్మీలు, బీజేపీ, ప్రాంతీయ పార్టీలు బీఆర్ఎస్, ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్, ఎంఐఎం, టీడీపీ, వైసీపీ, సీపీఐ, జనసేనలకు రిజిస్టరై ఉన్న గుర్తులను విడుదల చేసింది. స్వతంత్ర అభ్యర్థులకు కేటాయింపుల కోసం 37 ఫ్రీ సింబల్‌లతో కూడిన జాబితాను విడుదల చేసింది. కాగా, ఈనెల చివరి వారంలో స్థానిక సంస్థల ఎన్నికలకు షెడ్యూల్ విడుదలయ్యే ఛాన్స్ ఉంది ఈ మేరకు అధికారులు కసరత్తు చేస్తున్నారు.

## లయన్స్ సేవా కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్ళాలి

### లయన్స్ రీజియన్ మీట్ ఆఫ్ రిజియన్ 4లో గోలి అమరేందర్ రెడ్డి



సూర్యాపేట, యదార్థవది ప్రతినిధి, ఫిబ్రవరి 9: సేవా కార్యక్రమాలను చేయడంతో పాటు వాటిని ప్రజల్లోకి తీసుకెళ్ళడంలో లయన్స్ క్లబ్ లు ముందుండాలని లయన్స్ క్లబ్ ఇంటర్నేషనల్ జీఎస్టీ కొఆర్డినేటర్ గోలి అమరేందర్ రెడ్డి అన్నారు. ఆదివారం స్థానిక జీవివి ఫంక్షన్ హాల్లో ఏర్పాటు చేసిన లయన్స్ రీజియన్ మీట్ ఆఫ్ రీజియన్ 4లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ఏవరూ ఎలాంటి కార్యక్రమాలు చేసిన అవి మంచిగుంటే మిగతా క్లబ్ లు ఆచరిస్తాయన్నారు. సేవ చేయడం మానవధర్మమని మనవంతుగా సమాజానికి ఉపయేగపడే సేవా కార్యక్రమాలు చేయడంలో ప్రతి సభ్యుడు ముందు వరుసలో ఉండాలన్నారు. ముఖ్యంగా పేదల ఆకలి తీర్చడం, విద్యార్థుల చదువులకు చేయూతనివ్వడం, మహిళలకు ఉపాధి కల్పించేలా సేవా కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమన్నారు. నల్లగొండలో నిర్వహించిన మీల్స్ ఆన్ వీల్స్ కార్యక్రమం చెప్పుకోదగిందని అభినందించారు. అలాంటి కార్యక్రమాలను మిగతా క్లబ్ లు కూడా చేపట్టి విజయవంతంగా కొనసాగించాలన్నారు. లయన్స్ క్లబ్ అంటేనే సేవాక్లబ్ అని ప్రజలకు అవసరమైన సేవలను అందించి లయన్స్ క్లబ్ ను ముందు వరుసలో ఉంచేందుకు ప్రతి సభ్యుడు పాటుపడాలన్నారు. లయన్స్ క్లబ్ రీజియన్ చైర్మన్ గుడిపూరి వెంక టేశ్వర్ రావు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ ప్రముఖులు తీగల మోహన్ రావు, దోసపాటి గోపాల్, కోటేశ్వర రావు, యానాల మోహన్ రెడ్డి, నేతి రఘుపతి, కాపా మురళిక్రిష్ణ, మురళీధర్ రావు, ఎన్.బాలయ్య, గందూరి కృపాకర్, రాచకొండ శ్రీనివాస్, దేవిరెడ్డి రవిందర్ రెడ్డి,కొండపల్లి లక్ష్మారెడ్డి, వెంపటి శభరి, మీలా వంశీ, బండారు రాజా, పటేల్ నర్సింహ్మారెడ్డి, పెండెం చంద్రశేఖర్, శ్రీనివాసరెడ్డి, నూకల వెంకటరెడ్డి, చకిలం కవిత, యల్లారెడ్డి లతో పాటు ఆయా క్లబ్ ల సభ్యులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## సామాన్యులకు భారత రాజ్యాంగ పుస్తకాలు

### ప్రభుత్వ విప్ అది శ్రీనివాస్, మీడియా అకాడమీ మాజీ చైర్మన్ అల్లం



వేములవాడ, యదార్థవది ప్రతినిధి, ఫిబ్రవరి 9: బహుజనసేన రాజన్న సిరిసిల్ల ఆర్గనైజేషన్ అధ్వర్యంలో భారత రాజ్యాంగాన్ని ప్రతి ఇంటికి చేర్చాలనే లక్ష్యంగా రాజ్యాంగ పుస్తకాలను పంపిణీ చేస్తున్న కార్యక్రమాన్ని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ వేములవాడ నియోజకవర్గ శాసనసభ్యులు అది శ్రీనివాస్, తెలంగాణ మీడియా అకాడమీ మాజీ చైర్మన్ అల్లం నారాయణ చేతుల మీదుగా వేములవాడ పట్టణంలో నిర్వహించిన ఓ కార్యక్రమంలో రాజ్యాంగ పుస్తకాలను ఆవిష్కరించారు. రాజ్యాంగ పుస్తకాలను ప్రతి ఇంటికి చేర్చాలని బహుజన సేన రాజన్న సిరిసిల్ల ఆర్గనైజేషన్ అధ్యక్షుడు జింక శ్రీధర్ చేస్తున్న కృషిని ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, చైర్మన్ అల్లం నారాయణ ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో లాయాక్ పాషా, రఫిక్, అలీ మీడియా మిత్రులు తదితరులు పాల్గొన్నారు.